ప్రజాశక్తి

శనివారం 8 నవంబరు 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

రెడ్ మార్చ్...



- ఎరుపెక్కిన బెజవాడ
- రెడ్ షర్ట్, శారీస్ ధరించి కవాతు
- వేలాది మంది హాజరు
- మరింత శోభనిచ్చిన కోలాట, ప్రజా సాంస్కృతిక ప్రదర్శనలు
- ప్రత్యేక ఆకర్షణగా ప్రపంచ కమ్యూనిస్టు యోధుల చిత్రపటాలు

ప్రజాశక్తి - విజయవాడ : రెడ్‌షర్ట్, శారీస్ వాలంటీర్ల కవాతుతో విజయవాడ నగరం ఎరుపెక్కింది. "సోషలిజం అజయం, పెట్టుబడిదారీ విధానం అంతం కాక తప్పదు" నినాదాలతో దద్దరిల్లింది. పెట్టుబడిదారీ విధానం నశించాలని, సోషలిజం రావాలంటూ పార్టీ శ్రేణులు నినదించాయి. తొలి సోషలిస్టు (అక్టోబర్) విప్లవ దినోత్సవం (రష్యా విప్లవం) సందర్భంగా సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన శుక్రవారం నగరంలో వాలంటీర్ల కవాతు జరిగింది. జిల్లా నలుమూలల నుండి వచ్చిన వేలాది మంది వాలంటీర్లు రెడ్ షర్టులు, శారీలు ధరించి కవాతు నిర్వహించారు. కోలాట దళాలు, ప్రజా సంస్కతి కార్యక్రమాలు మరింత శోభనిచ్చాయి. ప్రపంచ కమ్యూనిస్టు యోధుల చిత్రపటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పార్టీ శ్రేణులు ఎంతో క్రమశిక్షణతో జరిపిన కవాతు నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. వికలాంగులు సైతం తమ ట్రైసైకిళ్లతో ప్రదర్శనలో పాల్గొనడం విశేషం. తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ప్రారంభమైన కవాతు కంట్రోల్ రూము, పాతబస్టాండు, ఏలూరురోడ్డు, మ్యూజియం రోడ్డు మీదుగా రాఘవయ్య పార్కు వద్దనున్న మాకినేని బసవపున్నయ్య విజ్ఞాణ కేంద్రం వరకూ సాగింది. 'రెడ్ మార్చ్' నినాదంతో ఉన్న భారీ ఫ్లెక్సీని చేతబట్టి పార్టీ అగ్రనేతలు ప్రదర్శన ముందు భాగాన నడిచారు. అనంతరం మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో 'సోషలిజం ఔన్నత్యం - సామ్రాజ్యవాద ప్రమాదం' అనే అంశంపై సభ జరిగింది. ఈ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీదేవి, ఎన్‌సిహెచ్.శ్రీనివాసరావు, పి.వి.ఆంజనేయులు, కె.కల్యాణ్, నాగేంద్రప్రసాదు, సిపిఎం వెస్ట్, సెంట్రల్, ఈస్ట్ సిటీల కార్యదర్శులు బి.సత్యబాబు, బి.రమణ, పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. పలు కళారూపాలను ప్రదర్శించారు.

(పూర్తి వివరాలు మెయిన్ పేజీలో)



సభలో మాట్లాడుతున్న సిహెచ్.బాబురావు











శ్రీచరణికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - ఉంగుటూరు (గన్నవరం) : ఐసిసి ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2025 విజేత టీమిండియా జట్టు సభ్యురాలు శ్రీ చరణి శుక్రవారం ఉదయం గన్నవరం విమనాశ్రయానికి వచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు ఢిల్లీ నుండి ఎయిర్ ఇండియా విమానంలో వచ్చిన ఆమెకు ఘన స్వాగతం లభించింది. మంత్రులు వంగలపూడి అనిత, సవిత, సంధ్యారాణి తదితరులు శ్రీ చరణికి స్వాగతం పలికారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సానా సతీష్ బాబు, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్, చైర్మన్ ఎ.రవి నాయుడు తదితరులు ఆమెకు పుష్పగుచ్చాలు

(మిగతా 2లో)

శ్రీ చరణికి స్వాగతం పలుకుతున్న మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, కేశినేని



అట్టహాసంగా రెవెన్యూ క్రీడా సంబరాలు

వార్త మెయిన్‌లో

కృష్ణాజిల్లా క్రీడాకారుల మార్చ్‌ఫాస్ట్

పల్లెపండుగ బిల్లులేవీ?

- పెండింగ్లో రూ.54.93 కోట్లు
- ఏడు నెలలుగా వెండర్లు ఎదురుచూపు
- అసంపూర్తిగా ఉన్న పనులు 146
- ఇంకా ప్రారంభంకాని పనులు 74

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కంకిపాడులో ఆర్భాటంగా ప్రారంభించిన పల్లెపండుగలో పూర్తి చేసిన పనుల బిల్లుల చెల్లింపును ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్ పెట్టడంతో వెండర్లు అవస్థలు పడుతున్నారు. ఈ పనుల పెండింగ్ బిల్లుల విడుదలకు వెండర్లు ఎదురుచూస్తున్నారు. మరోవైపు తాజాగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల కోసం సాస్కీ (రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సహాయం) పథకం నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రహదారులు నిర్మిస్తామని చెప్పడం చర్చనీయాంశమవుతోంది.

గత ఏడాది అక్టోబర్ 14న కంకిపాడులో పల్లెపండుగ – పంచాయతీ వారోత్సవాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. కృష్ణాజిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1973 సిమెంట్ రోడ్లు, 56 బిటి రోడ్లు, 50 ప్రహరీగోడలు, 35 షెల్టర్లకు సంబంధించి మొత్తం 2114 పనులను రూ.171.78 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారు. పల్లెపండుగలో పనులకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) మెటీరియల్ కాంపోనెంట్ నిధులు కేటాయించారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు నామినేటెడ్ పద్ధతిలో వెండర్లకు పనులు కేటాయించారు. ఈ ఏడాది జనవరి 14వ తేదీ నాటికి పల్లెపండుగ పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు. ఈనెల 5వ తేదీనాటికి 1820 సిసి రోడ్లు, 32 బిటి రోడ్లు, 28 ప్రహరీగోడలు, 14 షెల్టర్లను పూర్తి చేశారు. వెండర్లకు చెల్లించాల్సిన రూ.117.08 కోట్ల బిల్లులను ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేశారు. అయితే రూ.62.15 కోట్లు మాత్రమే బిల్లులు మంజూరయ్యాయి. ఇంకా రూ.54.93 కోట్ల బిల్లులు పెడింగ్లో ఉన్నాయి. బిల్లుల కోసం వెండర్లు ఏడు నెలలుగా ఎదురు చూస్తున్నారు.

అసంపూర్తిగా 146 పనులు.... ప్రారంభంకాని పనులు 74

గత ఏడాది అక్టోబర్ 14న ప్రారంభమైన పల్లెపండుగ పనులను ఈ ఏడాది జనవరి 15వ తేదీ సంక్రాంతి పండుగకు పూర్తి చేస్తామని పవన్‌కల్యాణ్ ప్రకటించారు. అయితే ఇంకా 146 పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఇంకా 74 పనులు అసలు ప్రారంభించనేలేదు. బిల్లులు సకాలంలో అందడం లేదనే కారణంతో కొందరు వెండర్లు కొన్ని పనులను అసంపూర్తిగా నిలిపివేశారు. మరికొందరు అసలు పనులు ప్రారంభించలేదని తెలిసింది. అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలన్నా, అసలు ప్రారంభించని పనులను ప్రారంభించాలన్నా పల్లె పండుగలో పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని వెండర్లు కోరుతున్నారు.

గ్రామీణ రోడ్లకు కేంద్రం నిధులు?

ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన చట్టం. ఈ చట్టంలో మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో చేపట్టిన పనులకు గత కొన్నేళ్లుగా కేంద్రం సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. పనులు పూర్తి చేసిన వారు నెలల తరబడి బిల్లుల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. పల్లె పండుగ పనులు పూర్తి చేసిన వెండర్లకు ఏడు నెలలుగా బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. ఈనేపథ్యంలో తాజాగా మరో కేంద్ర పథకం సాస్కీ నిధులను గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి మంజూరు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ముందుగా పూర్తయిన పనులకు బిల్లులు చెల్లిస్తేనే ఈ స్కీంలో వెండర్లు ఈ గ్రామీణ రోడ్ల నిర్మాణ పనులు చేపడతారని అధికారులు చెబుతున్నారు.

వందేమాతరం స్ఫూర్తితో ముందుకు సాగాలి

మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గేయం కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఈ గేయం విద్వాంసుల నుంచి విప్లవకారుల వరకు ఎందరినో కదిలించిందన్నారు. వందేమాతరం స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, కెబిఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యాన శుక్రవారం కెబిఎన్ కళాశాలలో ప్రత్యేక వేడుకలు జరిగాయి. ముందుగా భరతమాత చిత్రపటానికి, వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేలాది మంది విద్యార్థులతో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ప్రధాని మోడీ సందేశాన్ని వర్చువల్‌గా వీక్షించారు. ఈసందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ ఎంఎల్ఎ యలమంచిలి సుజనా చౌదరి, రాష్ట్ర సజనాత్మక, సంస్కృతి సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, ఎపి నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జున రావు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, కెబిఎన్ కళాశాల సెక్రటరీ టి.శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు

శ్రీ చరణికి ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

అందించి అభినందనలు తెలిపారు. శ్రీ చరణి రాకతో విమానాశ్రయంలో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీచరణికి విద్యార్థులు, యువకులు, క్రికెట్ అభిమానులు స్వాగత బ్యానర్లు, జాతీయ పతాకాలను చేతబట్టి జయజయ ధ్వానాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన సిఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : చారిత్రాత్మక మచిలీపట్నం నగర అభివద్ధికి ప్రణాళికలు రూపొందించామని, దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి మచిలీపట్నం నగరంలోని గొడుగుపేట 39వ డివిజన్లో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి పలు అభివీద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డివిజన్లో పల్లపు ప్రాంతం కారణంగా వర్షపు నీరు చేరి రహదారులు ముంపుకు గురవుతున్నాయని, ఈ నేపథ్యంలో 150, 70 మీటర్ల మేర రహదారులు, పైపు లైన్ ఏర్పాటు పనులకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, నగర మున్సిపల్ సహాయ కమిషనర్ గోపాలరావు, డివిజన్ ఇంచార్జ్ రాము తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల నివారణపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి : సిఐ

ప్రజాశక్తి - గుడివాడ : మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ వెంకటరమణ అన్నారు. శుక్రవారం గుడివాడ రూరల్ మండలంలోని బిల్లపాడు గ్రామంలో మహిళా కళాశాల విద్యార్థులు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమణ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. వాటి వల్ల ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. అనంతరం గ్రామంలో అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెటిఆర్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ పివో ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న వరిపొలాల పరిశీలన

ప్రజాశక్తి-కంకిపాడు : ఈనెల 10వ తేదీన కేంద్ర బందం తుఫాను కారణంగా జిల్లాలో పంట నష్టం అంచనా వేయుటకు పర్యటిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్‌తో కలిసి కంకిపాడు మండలం పునాదిపాడులో మొంథా తుఫానుకు దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించారు. వారు అక్కడ నేల వాలిన వరి పైరులను పరిశీలించారు,. అనంతరం రైతులతో పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మోంత తుఫాను బలమైన ఈదురుగాలులకు వరి పంట నేల వాలిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో జిల్లా



వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, ఉయ్యూరు ఆర్డిఓ బిఎస్ హేలా షారోన్, డీఎస్ఓ మోహన్ బాబు, వ్యవసాయ శాఖ ఏడి మణిధర్, కంకిపాడు ఏవో ఉషారాణి, గన్నవరం తహసీల్దార్ శివయ్య పాల్గొన్నారు.

దాళ్వా సాగుకు అనుమతి ఇవ్వాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లిలోని గుండా బత్తుల ఆంజనేయులు భవనంలో రైతుసంఘం ఆధ్వర్యంలో మలిశెట్టి శివరాం ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతుసంఘం కష్ణా జిల్లా కమిటీ కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు నుండి బంటుమిల్లి మెయిన్ కాలవ పరిధిలో దాళ్వా వరి సాగుకు అనుమతి లేకపోవడంవల్ల రైతులు, కౌలు రైతులు ప్రత్యామ్నాయంగా మినుములు సాగు చేసినప్పటికీ దిగుబడి రాక నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం దాళ్వాకు అనుమతి



ఇవ్వాలని కోరారు. రైతు నాయకులు లంకదాసుల ఘోష్, రైతుసంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధన రావు, పుప్పాల నరసింహారావు, వెంట్రపాటి సురేష్, బుద్దన నాగేశ్వరరావు, శీపతి తాండవకష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో ఎక్స్‌రే యంత్రం ప్రారంభం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆసుపత్రుల ఆధునీకరణతో సామాన్య ప్రజలకు వైద్యం మరింత సులభతరం అవుతుందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఐడీబీఐ బ్యాంక్ ఆర్థిక సహకారంతో (సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా) ఏర్పాటు చేసిన బ్యాటరీ బ్యాకప్ పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోగులకు వేగవంతమైన, నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో ఇలాంటి ఆధునిక పరికరాలు కీలకంగా మారతాయన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత, ఐడీబీఐ బ్యాంక్ మేనేజర్ ఫణి కుమార్, టీడీపీ నాయకులు గోపీచంద్ పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాల నిర్ధరణ శిబిరం

ప్రజాశక్తి - గుడివాడ : సమగ్ర శిక్షా కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో స్థానిక ఎసిపిఎస్ మున్సిపల్ హై స్కూల్‌లో శుక్రవారం ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాలు నిర్ధారణ శిబిరాన్ని గుడివాడ నియోజవర్గ ఎంఇఓలు రజనీ, బాలాజీ, గోపాల్, డేవిడ్‌రాజు,సురేష్‌లు ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారుగా 80 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కృష్ణాజిల్లా సహిత విద్యా సమన్వయకర్త కళ్ళేపల్లి ఏడుకొండలు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల్లో ఉన్న వైకల్యాన్ని దాచకుండా బయటకు వచ్చి వారికి సరైన వైద్య సౌకర్యాలు అందించి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని తీసుకోవాలని కోరారు. పిల్లలు తల్లిదండ్రులు, ఐఈఆర్పిలు, ఐడిఎస్ఎస్‌లు పాల్గొన్నారు.

కులదూషణ కేసులో ఇరువురికి జైలు

ప్రజాశక్తి-పామర్రు : కులం పేరుతో దూషించిన కారణంగా ఇద్దరు వ్యక్తులకు న్యాయస్థానం మూడేళ్ల జైలు శిక్ష ఏడువేలు జరిమానా విధించింది. పామర్రు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ కథనం ప్రకారం పామర్రు శివారు చాట్లవాని పురానికి చెందిన కొక్కిలిగడ్డ వినోద రావు (ఎస్సీ) అనే వ్యక్తి 2020 జనవరి 6వ తారీకు పామర్రు సెంటర్లో ఉండగా అదే గ్రామానికి చెందిన బూరగడ్డ మణికంఠ రామకష్ణ, మామిళ్ళ పవన్ కళ్యాణ్ అనేవారు మోటార్ సైకిల్‌తో అతివేకంగా వచ్చి గుద్దారు. అదేమని ప్రశ్నించిన వినోద్ రావును తమ మోటార్ సైకిల్ తాళంతో గాయపరిచి కులం పేరుతో దుర్భాషలాడారు. జరిగిన దానిపై వినోదరావు పామర్రు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై గణేష్ కుమార్ కేసును రిజిస్టర్ చేశారు. నేరం రుజువు కావడంతో జిల్లా ఎస్సీ ఎస్టీ న్యాయస్థానం న్యాయమూర్తి బి.బాబు నాయక్ ముద్దాయిలైన మణికంఠ, పవన్ కళ్యాణ్‌లకు జైలు శిక్ష విధించారని ఎస్సై రాజేంద్రప్రసాద్ తెలిపారు.

వ్యవసాయ శాఖ చెక్‌పోస్టు ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వారి నూతన తనిఖీ కేంద్రం-చెక్ పోస్ట్ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు విచ్చేసి చెక్ పోస్ట్ ప్రారంభించారు. దివి ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, డైరెక్టర్లు అతిధులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, మర్రె గంగయ్య, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, స్వచ్ఛ ఏపీ మిషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.


చెక్‌పోస్టు ప్రారంభిస్తున్న దృశ్యం

ఎస్‌సి కార్పొరేషన్ రుణాలను మంజూరు చేయాలి

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు మండలంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్లు తక్షణమే మంజూరు చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎస్సీల ఆర్థికభివృద్ధికి కావలసిన ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయడంలో ఆలస్యం చేస్తుందని విమర్శించారు. వేలాది మంది ఎస్సీలు లోన్లు కోసం దరఖాస్తులు చేసినా, వాటిని ఇంకా విడుదల చేయకపోవడం దురదష్టకరమని అన్నారు. అలాగే, ఎన్నికల హామీగా ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ, బిసి వద్ధాప్య పెన్షన్లను 50 సంవత్సరాలు దాటిన వారి అందరికీ అమలు చేయాలని కోరారు. . ఈ కార్యక్రమంలో సరిహద్దు ఆంతోని పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు సబ్ స్టేషన్లో నిర్వహించే మరమ్మత్తు పనుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిబి శ్రీనివాస్ తెలిపారు. ఉంగుటూరు, ఎలుకపాడు, ఆముదాలపల్లి, కొయ్యగుర్రప్పాడు, గారపాడు, పొనుగుపాడు, తుట్టగుంటపాడు, నాగవరప్పాడు, వెన్నోతల, వెల్దిపాడు, తరిగోప్పల, వేంపాడులలో సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

టిడ్కో ఇళ్ళు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు నగర పంచాయతీలో టిడ్కో ఇళ్ళు కేటాయించిన లబ్ధిదారులందరికీ ఇవ్వాలని సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి రాజేష్ అన్నారు. శుక్రవారం ఉయ్యూరు నగర పంచాయతీ కార్యాలయం ఎదుట లబ్ధిదారులతో కలసి ఆందోళన నిర్వహించారు. గత జూన్ నెలలోనే మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అందజేస్తారని నేటి ప్రభుత్వ పెద్దలు తెలిపారని అన్నారు. అనంతరం నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ న,కమిషనర్ జాస్తి రామారావు ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో పోరాట కమిటీ సభ్యులు షరీన బేగం, నజీమా, ఝాన్సీ రాణి, హబీ మునిసా, సిపిఎంకమిటీ సభ్యురాలు బి కీర్తి తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

నిజజీవితంలో ఘటనలే నా స్వరాలు

- ప్రఖ్యాత సంగీత దర్శకులు ఇళయరాజా



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నేను మాటల వాణ్ని కాదు.. పాటల వాణ్ని అనీ.. మాటలు మాట్లాడటం కంటే నాకు పాటలు పాడటమే సులభమని "నిజజీవితంలో జరిగిన ఘటనలు, పరిణామాలే నా స్వరాలనీ. వాటినే నేను పాటలుగా మార్చాను" అని ప్రఖ్యాత సంగీత దర్శకులు ఇళయరాజా అన్నారు. ఈ నెల 8న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ట్రెండ్ సెట్టర్ ఈవెంట్స్ సంస్థ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్‌కు సంబంధించి ఓ ప్రైవేట్ హోటల్లో శుక్రవారం మీడియాతో ముచ్చటించారు. తాను స్వరపరిచిన గీతాలను విన్నవారికి తమ జీవితాల్లో జరిగిన ఘటనలను గుర్తుకు చేసుకుంటారని, ఆ పాటతో ఆ సందర్భాలు ఆ జీవిత సంఘటనలు మనసులో ముద్రితమై ఉంటాయని వివరించారు. తనకు కళ్ళ ముందు కనిపించిన ప్రతి పరిణామాన్ని ఒక స్వరంగా మార్చానని అన్నారు. తాను సినిమా గీతాలకు స్వరాలను సమకూర్చేటప్పుడు గాయకులు, ఆర్కెస్ట్రా అంతా కలిసి ప్రాక్టీస్ చేసేవాళ్లమన్నారు. ఏ వాయిద్య కారుడు వాయిద్యాన్ని ఎప్పుడు వాయించాలో నోట్స్ రాసి ఇచ్చేవాడినని తెలిపారు. ఇప్పుడు పాట రాస్తున్న వారు ఎవరో.. పాడే వారికి తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్కెస్ట్రా ఎవరో దర్శకులకు తెలియడం లేదన్నారు. గాయనీ గాయకులు ఒకరికొకరు తెలియని పరిస్థితి ఇప్పుడు ఉందన్నారు. కార్యక్రమంలో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్న ట్రెండ్ సెట్టర్స్ లైవ్ అధినేత సుధాకర్, పద్మనాభుని రవి, అంబటి శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మకుట శ్రీ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం ప్రారంభం



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎంతో నమ్మకమైన నాణ్యమైన బంగారు ఆభరణాలను అందించే మకుట శ్రీ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంను ప్రారంభించడం తనకెంతో ఆనందకరంగా ఉందని ప్రముఖ సినీ హీరోయిన్లు నిధి అగర్వాల్, ఈషా రెబ్బ ఆనందం వ్యక్తం చేశారు. విజయవాడ గవర్నర్‌పేటలోని జైహింద్ కాంప్లెక్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మగుడశ్రీ గోల్డెన్ డైమండ్స్ జ్యువెలరీ షోరూమ్‌ను ప్రముఖ సినీ తారలు నిధి అగర్వాల్, ఈషా రెబ్బ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ చేతుల మీదుగా షోరూమ్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, విజయవాడ అంటే తమకెంతో మక్కువ అని ఈ సందర్భంగా హీరోయిన్లు పేర్కొన్నారు. షోరూమ్ నిర్వాహకులు వెంకట నాగ అరవింద్ మాట్లాడుతూ ఎవరూ ఇవ్వని విధంగా ప్రత్యేక ఆఫర్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. మకుట శ్రీ గోల్డెన్ డైమండ్స్‌లో పచ్చి, కుందన్, నక్షి, బాంబే ఆంటిక్, హైదరాబాద్ ఆంటిక్ వంటి ఎ టు జడ్ ఫ్యాన్సీ డిజైన్స్‌తో సహా అన్ని రకాల జ్యువెలరీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు జగన్మోహన్రావు, వెంకట ఆనంద్, పి సుబ్బు, శివ సురేంద్రబాబు, అన్నం ఆదిత్య వర్ష తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారాని కోసం తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభృవద్ధి పనులపై తాడిగడపలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న పలు అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా డివిజన్ల పరిధిలో గల తాగునీరు, పారిశుధ్యం, మంచినీటి పైపులైన్లు, ఇతర సమస్యలపై ఆరా తీశారు. తాగునీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఈఈ శ్రీనివాస్, ఈఈ రవీంద్రబాబు, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎఎంహెచ్ఓ అన్నపూర్ణ, సీడీఓ శ్రీకాంత్, సిద్ధార్థ యూనివర్సిటీ డైరెక్టర్ బీ పాండురంగారావు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

దోమల నివారణకు 'ఫ్రైడే డ్రై డే'



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం 39వ డివిజన్‌లో నాలుగు స్తంభాల సెంటర్, కుమ్మరిపాలెం సెంటర్ ప్రాంతాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రయ నిర్వహించారు. ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు విఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ నరేంద్ర పిలుపునిచ్చారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ సోమరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

దేశానికే తలమానికంగా విజయవాడ విద్యా రంగం : మంత్రి కొల్లు



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశంలో ప్రతిష్టాత్మకమైన సంస్థగా పేరుగాంచిన అలెన్ విద్యా సంస్థ బ్రాంచ్‌ని రాష్ట్రంలో విజయవాడ, విశాఖలో నెలకొల్పడం అభినందనీయమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలోని వివాంత హోటల్లో జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై సంస్థ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకురావడంలో రాష్ట్రం ముందంజలో ఉందని పేర్కొన్నారు. వివిధ జాతీయ అంతర్జాతీయ సంస్థలు తమ బ్రాంచ్‌లను నెలకొల్పడంలో ప్రధాన భూమిక పోషిస్తున్నాయని తెలిపారు. డీసీపీ కేజీవి సరితా, అలెన్ ఆంధ్ర అండ్ తెలంగాణ సమన్వయకర్త సీతారాం నండూరి, వైస్ ప్రెసిడెంట్ అండ్ జోనల్ హెడ్ మహేష్ యాదవ్, టీఎన్ హెడ్ సంతోష్ సింగ్, తెలంగాణ హెడ్ సౌరభ్ తివారీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర నగరాల్లోని అలెన్ తరగతి గది కేంద్రాలకు హాజరు కాలేని విద్యార్థులకు అధిక-నాణ్యత విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ క్రమంగా విస్తరిస్తోందన్నారు. విజయవంతమైన భవిష్యత్తులను నిర్మించడానికి, అంకితభావంతో ఉన్న కుటుంబాలు, విద్యార్థులకు అలెన్ విద్యా నైపుణ్య సంప్రదాయాన్ని విస్తరించడమే మా లక్ష్యం" అని వివరించారు.



రాష్ట్రస్థాయి క్రీడలకు డిఎవి విద్యార్థులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కృష్ణాజిల్లా గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయిలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ ఖో ఖో క్రీడా పోటీలలో ఎన్‌టిటిపిఎస్ ప్రాంగణంలోని డిఎవి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు యస్. హితేష్, బి.సహస్ర సాయి స్నిగ్ధ, జి. మహతి, ఎన్.బాంధవిక, ఎన్. నిహారిక, యమ్. సాయి గీతిక, షోయబ్ ఖాన్ (బ్యాడ్మింటన్) పాల్గొని అద్భుతమైన ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రశంసిస్తూ జెన్కో యాజమాన్యం తరఫున రామాంజనేయులు సిఈఅండ్ ఓఅండ్ఎం, డిప్యూటీ సెక్రటరీ పి.శ్రీదేవి, డి.ఏ.వి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. మన్మోహన్ విద్యార్థులను అభినందిస్తూ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులలోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని తెలిపారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణను నిలువరించాలని వినతి

ప్రజాశక్తి -జగ్గయ్యపేట: పట్టణ పరిధిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణను నిలువరించాలని సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్‌ను ఇ మెయిల్ ద్వారా కోరినట్లు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ రిజర్వ్ స్థలాలు అంటే అభివృద్ధి ప్రణాళికలలో ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించబడిన భూములనీ, అటువంటి స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడవలసిందిగా కలెక్టర్‌ని కోరినట్లు ఆయన తెలిపారు. అక్రమనను ఉపేక్షించటం పారదర్శక, జవాబుదారి పాలన సూత్రాలకు విరుద్ధమని అన్నారు. స్థానిక ప్రభుత్వాలపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతారని పేర్కొన్నారు.

అసాంఘీక చర్యలను సహించం : ఎస్ఐ అనిల్

ప్రజాశక్తి -గంపలగూడెం: మండలంలో అసాంఘిక కార్యకలాపాలు సహించబోమని గంపలగూడెం నూతన ఎస్ఐ జి అనిల్ కుమార్ తెలిపారు. ఇటీవల జరిగిన మధ్యంతర బదిలీల్లో భాగంగా వీర్లపాడు నుండి గంపలగూడెం స్టేషన్‌కు జి.అనిల్ కుమార్ వచ్చారు. ఇప్పటివరకు గంపలగూడెంలో విధులు నిర్వహించిన ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిగూడెం బదిలీ అయ్యారు. శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అనంతరం అనిల్ విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని ప్రజా సమస్యల పట్ల సత్వర పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చారు.

తొమ్మిది మంది పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి -మైలవరం : మైలవరం మండలం పోరాట నగర్ గ్రామ శివారు అటవీ ప్రాంతంలో జరుగుతున్న పేకాట శిబిరంపై దాడి చేసి 9 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ శుక్రవారం తెలిపారు. అందిన సమాచారం మేరకు సిబ్బందితో గురువారం రాత్రి దాడి చేశామని, ఈ దాడిలో రూ.1,15,600ల నగదుతో పాటు 49 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నా తెలిపారు.



22వ డివిజన్‌లో..



పశ్చిమంలోని ఖాదర్ సెంటర్‌లో..

పలు డివిజన్లలో సిపిఎం పతాకావిష్కరణలు

విజయవాడ : రష్యన్ విప్లవ దినోత్సవం సందర్భంగా విజయవాడ నగరంలోని పలు డివిజన్లలో శుక్రవారం సిపిఎం జెండావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. కృష్ణలంక 22వ డివిజన్, సింగ్‌నగర్ 61 డివిజన్‌లో రష్యన్ విప్లవ దినోత్సవంను పురస్కరించుకొని సిపిఎం జెండాలను ఆపార్టీ నాయకులు ఆవిష్కరించారు. 22వ డివిజన్లో సిపిఎం ఆఫీసు దగ్గర పార్టీ తూర్పు సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల చిన్నారావు జెండాను ఆవిష్కరించగా, సింగ్‌నగర్ 61వ డివిజన్‌లో 62వ డివిజన్ పార్టీ సెక్రెటరీ ఎం. రామాంజనేయులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర నాయకులు చింతల శ్రీనివాస్, బత్తుల చిన్నారావు మాట్లాడుతూ...అక్టోబర్ విప్లవం స్ఫూర్తితో మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల కుమారి, వాజా శ్రీనివాసరావు, కాయల లక్ష్మణ్ టీ తాండ కష్ణ, జి .రాంబాబు ,చింతల అరుణ , ఎస్ వెంకటేశ్వరావు,వి మహేష్ ఎం శ్రీను,బి పండమ్మ, కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

విజయవాడ సిటీ : పశ్చిమ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్ నుండి రెడ్ మార్చ్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి సత్యబాబు మాట్లాడుతూ ఆర్థిక అంతరాలు పెంచే దోపిడీని రద్దుచేసే సోషలిస్ట్ వ్యవస్థ ప్రపంచ వ్యాప్తంగా పురోగమిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఖాదర్ సెంటర్లో పార్టీ ప్రజాసంఘాల పతాకాన్ని ఆవిష్కరించారు. సిపిఎం నగర్ కమిటీ సభ్యులు పి రాజు, ఎండి మస్తాన్, నాయకులు జి. బాల దుర్గారావు, జి సుబ్బారెడ్డి, కే శ్రీలత, స్వప్న, వి. కే వరలక్ష్మి పాల్గొన్నారు.

'యేసుక్రీస్తు జయంతి 2025 జూబిలీ వేడుకలు' పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పోప్ ఫ్రాన్సిస్ 2025 సంవత్సరాన్ని జూబిలీ యేడాదిగా ప్రకటించిన నేపధ్యంలో ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న యేసుక్రీస్తు జయంతి 2025 జూబిలీ వేడుకలలో భాగంగా శనివారం ఉదయం 8.30 గంటలకు ఆంధ్ర లయోలా కళాశాలలోని ఫాదర్ దేవయ్య ఆడిటోరియంలో విశాఖపట్నం అగ్రపీఠాధిపతి (ఆర్చి బిషప్) ఉడుముల బాలతోపాటు ఆరు జిల్లాల బిషప్‌లు ఈ వేడుకలను ప్రారంభిస్తారని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు తెలిపారు. పటమట సెయింట్ పాల్స్ కథెడ్రల్ ప్రక్కన బిషప్ హౌస్‌లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో క్రీస్తు జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. నెల్లూరు కతోలిక పీఠం బిషప్ యం.డి.ప్రకాశం మాట్లాడుతూ ఏపీలోని శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు ఆరు కతోలిక పీఠాలకు చెందిన 1600 మంది ప్రతినిధులు ఈ వేడుకలకు హాజరవుతారని, దేవునికి కృతజ్ఞతలు చెల్లించుకునేందుకు ఈ జూబిలీ వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గుంటూరు కతోలిక పీఠం బిషప్ చిన్నాబత్తిన భాగయ్య మాట్లాడుతూ నిరీక్షణ యాత్రికుల పేరిట ఈ జూబిలీ వేడుకలు జరుపుతున్నామని తెలిపారు. అనంతరం "యేసుక్రీస్తు జయంతి 2025 జూబిలీ వేడుకల పోస్టర్‌ను బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, బిషప్ చిన్నాబత్తిన భాగయ్య, బిషప్ యం.డి. ప్రకాశం, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ యం. గాబ్రియేలు, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు ఆవిష్కరించారు.

ఉద్యమాలకు స్ఫూర్తి 'రష్యన్ విప్లవం'



రష్యన్ విప్లవంపై బందరులో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ప్రజల్లో ఉన్న అసంతృప్తి ఒక వెల్లువలా ఉప్పొంగి ఏర్పడిన ఉద్యమమే అక్టోబర్ విప్లవమని కృష్ణా యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగం అధిపతి ఇ. దిలీప్ అభివర్ణించారు. 108వ రష్యన్ విప్లవ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం బుట్టాయిపేట జ్యోతిబా పూలే విజ్ఞాన కేంద్రంలో అక్టోబర్ విప్లవ విశిష్టత పై సదస్సు జరిగింది. విజ్ఞాన కేంద్రం పర్యవేక్షకులు డి వాసు అధ్యక్షతన జరిగిన సదస్సులో దిలీప్ మాట్లాడుతూ లెనిన్ రచనలు, జీవితం గురించి చెప్పుకోకుండా రష్యన్ విప్లవం గురించి చర్చించడం సాధ్యం కాదన్నారు. జాన్ రీడ్ రచించిన" ప్రపంచాన్ని కుదిపేసిన ఆ పది రోజులు" పుస్తకం అధ్యయనం చేస్తే 1917 అక్టోబర్లో ఒక రక్తసిక్త ఆదివారం ప్రజల్లో ఉన్న అసంతృప్తి అలజడికి అద్దం పడుతుందన్నారు. అందుకే దానికి అక్టోబర్ విప్లవంగా ప్రత్యేకత ఏర్పడిందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ కు వ్యతిరేకంగా వివిధ దేశాల చట్టాలను అధ్యయనం చేసి ప్రజా ఉపయోగ చట్టాలను రూపొందించడంలో మార్క్స్ కషిని లెనిన్ అభినందిస్తూ విప్లవకారుల్లో సాహిత్య వేత్తగా కొనియాడారు అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు మాట్లాడుతూ పెట్టుబడిదారీ విధానాలను ప్రజల ఆగ్రహ జ్వాలతో తిప్పి కొడతారు అనడానికి ప్రస్తుతం అమెరికాలో ఉన్న పరిస్థితులను ఉదాహరణగా చెప్పారు. ఇంకా ఈ సదస్సులో ఎల్ఐసి మచిలీపట్నం డివిజన్ యూనియన్ నాయకులు జి కిషోర్ కుమార్ తదితరులు ప్రసంగించారు. సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం సిఐటియు కన్వీనర్ చిరువోలు జయరావు, మత్రపు పోలినాయుడు సదస్సు నిర్వహణలో తోడ్పాటు అందించారు. కష్ణాజిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి అంగత రమాదేవి, ఐద్వా మహిళా కమిటీ సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి మండలంలో రష్యా విప్లవం సందర్భంగా బంటుమిల్లి సిపిఎం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు లంకదాసు అజయ్ గౌస్, పొదిలి వెంకన్న, లంకదాసుల సుజాత, వంగల రాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** రష్యన్ విప్లవ దినోత్సవం సందర్భంగా మండలంలోని లంకపల్లి, ముక్కపాడు, ఎలుకపాడు, తేలప్రోలు, ఉంగుటూరు, తుట్టగుంట గ్రామాల్లోను సిపిఎం మండల కార్యాలయాల వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ



బంటుమిల్లిలో...



గుడివాడలో...

కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రష్యన్ విప్లవ స్ఫూర్తితో ఎర్ర జెండా ఉద్యమాలు కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భీమవరపు సుబ్బారెడ్డి, మండల నాయకులు పులి శ్రీనివాసరావు, మాగంటి సాంబశివ రావు, వై. జగన్, రావూరి పద్దు, నాగేశ్వరరావు, జయ రాజు, ప్రసాదు, విష్ణు, సుందరం, ముసలయ్య, జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ సిపిఎం కార్యాలయంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి మాట్లాడారు. జిల్లా నాయకుడు పి పవన్, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజని, యస్.యఫ్.ఐ.జిల్లాకార్యదర్శి సమరం సాహితీ స్రవంతి గుడివాడ అధ్యక్షులు సురేంద్ర,భవన నిర్మాణ కార్మిక సంఘాధ్యక్షులు సీతారామయ్య పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు మంగళాపురం విద్యార్థులు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం మంగళాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు . ఈ నెల నాలుగో తేదీన గుడివాడ స్టేడియంలో అథ్లెటిక్స్, ఆరవ తేదీన గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాఫ్ట్ బాల్ జిల్లా స్థాయి పోటీలు జరగా మంగళాపురం జడ్పీ విద్యార్థినీ విద్యార్థులు వివిధ కేటగిరీలో 13 మంది ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి రమణ తెలిపారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు వినుకొండలో సాఫ్ట్ బాల్ పోటీలు పశ్చిమగోదావరి జిల్లాలో బేస్ బాల్ పోటీలు కర్నూలు జిల్లాలో జరుగుతాయన్నారు. ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన పి ఈ టి సి. హెచ్.రామకష్ణ, గోపికష్ణ లను ఇన్చార్జ్ హెచ్ఎం బివి సుబ్బారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పంట నష్టం నమోదులో అన్యాయంపై ఆందోళన



రోడ్డుపై ఆందోళన చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు పంట నష్ట పరిహారం అందజేయాలని కృష్ణా జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, రైతు సంఘం నాయకులు మహమ్మద్ కరీముల్లా, బండారు కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నమోదులో చింతలమడ రైతులకు అన్యాయం జరిగిందంటూ రైతులు శుక్రవారం లక్ష్మీపురం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై ట్రాక్టర్ అడ్డుపెట్టి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ పంట నష్టం నమోదులో అన్యాయం జరిగిందని, పడిపోయిన పొలాలలోని పంటలను సైతం నమోదు చేయలేదని ఆరోపించారు. రైతులతో పాటు కౌలు రైతులకూ న్యాయం చేయాలని కోరారు. రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న ఏవో కె. మురళీకృష్ణ సంఘటన స్థలానికి చేరుకున్నారు. జిల్లా కలెక్టర్,జెడిఎల ఉత్తర్వుల మేరకే తాము నడుచుకున్నామని స్పష్టం చేశారు. పడిపోయిన పంట రాయలేదని భావిస్తే తెలియచేయాలని తానే స్వయంగా పొలాలను సందర్శించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు. దీంతో రైతులు వాగ్వివాదానికి దిగారు. తర్వాత నష్టపోయిన రైతుల పేర్లు రాసుకొని వెళ్లారు. సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, చల్లపల్లి సొసైటీ చైర్ పర్సన్ బొందలపాటి వీరబాబు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వివిధ నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రభుత్వ భవనాల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో సిఎస్ఆర్ నిధులతో వివిధ ప్రభుత్వ శాఖలలో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనుల పురోగతిపై ఏజెన్సీల వారిగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, వసతిగహాలు, విద్యాసంస్థలలో మౌలిక వసతులను త్వరితగతిన కల్పించేందుకు పనులను ముమ్మరం చేయాలన్నారు. మొత్తం 33.55 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో 99 పనులను మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు 9.86 కోట్ల రూపాయల వ్యయంతో 60 పనులు పూర్తయ్యాయని , మరో 24 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఈ డబ్ల్యు ఐ డి సి ఈ ఈ రాయన్న,, గనుల శాఖ ఏజీ కొండారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్, ఈఈ నటరాజు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలంలోని కానూరు, తాళ్లపాలెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ ధాన్యం మద్దతు ధరగా 75 కేజీల బస్తాకు సాధారణ రకం 1777 రూపాయలు గ్రేడ్ ఏ కు 1792 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు.కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు గోపు ప్రతాప్ నరేష్ కుమార్, డైరెక్టర్ దివి మహేష్, చక్క నాగరాజు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసులు సత్వర పరిష్కారం : జడ్జి



ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసుల్లో మధ్య వర్తిత్వం ద్వారా రాజీమార్గంలో సత్వర పరిష్కారం లభిస్తుందని, దీనికి లోక్ అదాలత్ లు చక్కని వేదికలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుర్రాల గోపి పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానన్యాయమూర్తి గోపి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేరాలను అరికట్టవలసిన బాధ్యత ప్రతిఒక్కరి మీద ఉందని తెలియచేశారు. పదవ అదనపు జిల్లా జడ్జి బాబు నాయక్ ఫొక్సో, మహిళా చట్టాలు, ఆస్తి బదలాయింపు చట్టాలు, సైబర్ నేరాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ తదితర చట్టాల పట్ల అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జి సెక్రటరీ సి హెచ్. యుగంధర్, న్యాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఆకట్టుకుంది. శుక్రవారం పాఠశాలలోని నర్సరీ పిపి 1, పిపి2 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థుల నేతత్వంలో జరిగిన ఈ సమావేశంలో వారు మొదటి సెమిస్టర్ లో నేర్చుకున్న పాఠ్యాంశాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా నైపుణ్యం, వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రజెంటేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ప్రధాన ఉద్దేశం అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ చందన బాబురావు, క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు కు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.



విన్నకోటలో కలుషిత నీటితో ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని విన్నకోటలో ప్రజలు మంచినీటి సమస్యతో ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 4వేల మంది జనాభా నివశిస్తున్నారు. గ్రామ పంచాయితీ మంచినీటి పథకానికి చెందిన ఫిల్టర్ బెడ్లు, పైపులైన్లు అస్తవ్యస్థంగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంచినీరు కలుషితమవటంతో వడకట్టుకుని తాగుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వాడుక నీటికి కూడా ఉపయోగపడని ఈ కలుషిత నీరే తమకు దిక్కుగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కనీసం మంచినీటి బావులు గాని, చేతి పంపులు గాని లేకుండా పోయాయని వాపోతున్నారు. ఇక తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామ పంచాయితీ మంచినీటి చెరువు నీరే దిక్కుగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నిసార్లు తమ అభ్యర్ధనను మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపిస్తున్నారు. వెంటనే చెరువులో కలుషిత నీటిని మార్చాలని కోరుతున్నారు. పైపులైన్లు, కుళాయిలకు రిపేర్లు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. కనీసం మంచినీటి సమస్య గ్రామంలో తీరేవరకైనా.... ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి ట్యాంకర్లతో అయినా మంచినీటిని గ్రామానికి సరఫరా చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రూపేష్‌ను వివరణ కోరగా ఎంపీ నిధులు రూ.10లక్షలు ఫిల్టర్ బెడ్ పనులకు మంజూరయ్యాయన్నారు. ఆ పనులను నిర్వహించినప్పటికీ మంచినీటి చెరువులో నిల్వ ఉన్న నీటిని కూడా మార్చేందుకు చర్యలు తీసుకోనున్నామని చెప్పారు.



జాతీయ కేన్సర్ అవగాహన దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి -కలక్టరేట్ (కృష్ణా) : కేన్సర్‌పై విజయం సాధించాలంటే ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ చేయించుకోవాలని జిల్లా లెప్రోసీ అధికారి డాక్టర్ అంబటి వెంకట్రావు సూచిం చారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాని పురస్కరించుకుని శుక్రవారం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, దానిని తొందరగా గుర్తించడం ద్వారానే నివారణ సాధ్యమవు తుందన్నారు. ప్రజలు క్యాన్సర్ వ్యాధిపట్ల అవగాహన లేమితో వ్యాధి తీవ్రత పెరిగే వరకు గుర్తించకపోవడం వలన వ్యాధి నియంత్రణ చేయలేని పరిస్థితికి చేరుకుంటున్నారన్నారు. ప్రభుత్వం క్యాన్సర్ వ్యాధి చికిత్సలను ఉచితంగా అంది స్తుందన్నారు.

ఘనంగా ఎన్‌జి రంగా జయంతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డాక్టర్ కెఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆచార్య ఎన్జీ రంగా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రవి కిషోర్ ఎన్జీ రంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎన్‌జి రంగా చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. అనంతరం వందేమాతరం గేయం అర్థాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో 240 అర్జీలు

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వ ఆదేశాలతో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అధికారులతో కలిసి తిరువూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు వివిధ సమస్యల పరిష్కారం కోసం 240 అర్జీలు వచ్చాయి.



రెవెన్యూ సమస్యలు, కొత్త పెన్షన్లకు, కాలనీ ఇళ్లు, పొలాల మధ్య వివాదాలు, పలు రకాల సమస్యలు ప్రజా దర్బార్‌లో ప్రజలు సమర్పించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ మనోజ, ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ నాగమణి, ఎంపిడీఓ రవికుమార్ పాల్గొన్నారు.

కేన్సర్‌పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం "క్యాన్సర్‌పై అవగాహనా కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు.



ఈ సందర్భంగా డాక్టర్ కీర్తి మాట్లాడుతూ 40 సంవత్సరాల నుండి మహిళలు కేన్సర్ సంబంధించిన పరీక్షలు చేయింకోవాలని తెలిపారు. మహిళలకు ముఖ్యంగా గర్భసంచి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, మగవారికి నోటి క్యాన్సర్ రావటానికి అవకాశం ఉన్నదని తెలిపారు. అందరూ ఆరోగ్యకరమైన, సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. "కేన్సర్‌పై విజయం-స్క్రీనింగ్‌తో సాధ్యం", "స్క్రీనింగ్ చేయించండి-ఆరోగ్యంగా జీవించండి" అనే నినాదాలతో రెడ్డిగూడెం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాంసుందరరావు, సూపెర్వైసర్స్ రాంకుమార్, భవాని, రమణ, మహిళా ఆరోగ్య కార్యకర్తలు మాధురి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సైకిల్ వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గిరిజన విద్యార్థినికి దాతలు, ఉపాధ్యాయులు సైకిల్ వితరణ చేశారు. మండలం బలుసుపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రియా హాసిని అనే గిరిజన



విద్యార్థిని 8వ తరగతి చదువుతోంది. త్రిపురవరం గ్రామం నుండి సుమారు మూడు కిలోమీటర్లు దూరంలో ఉన్న పాఠశాలకు అడవిలో నుండి నడిచి వెళ్తుంది. ఆ విద్యార్థినిని ఎంఈఓ చిట్టి బాబు చూసి కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులను సాయం చేయమని కోరారు. దీనికి స్పందించిన పట్టణంలోని బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కె కరుణాకర్, ఎం శివరాం నాయక్, సుధానంద్ సాయం అందించి సైకిల్‌ను వితరణ చేశారు. ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి ఎల్ చిట్టిబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.అశోక్ కుమార్, బోడెపుడి శ్రీనివాసరావు, ధరావత్ పాండు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి : ఎమ్మెల్యే వసంత

ప్రజాశక్తి-మైలవరం : అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ప్రజా సమస్యలను మొక్కుబడిగా కాకుండా పరిష్కారమయ్యేలా చూడాలని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. మైలవరంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే వసంత పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వారి సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ ప్రజా దర్బార్ వేదికలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజా దర్బార్లో వచ్చే సమస్యలను నెలరోజుల



వ్యవధిలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతతో పనిచేయాలన్నారు. నిధుల మంజూరుతో ముడిపడిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.

ఆంగ్లంపై పట్టు సాధించాలి

ప్రజాశక్తి - తిరువూరు : భాష అనేది భావ వ్యక్తీకరణ కోసమేనని, దీని కోసం పెద్ద పెద్ద పదాలు ఉపయోగించనవసరం లేదని, భయపడితే ఏ బాష నేర్చుకోలేమని, ఇందుకు ఇంగ్లీష్ బాష కూడా మినహాయింపు కాదని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధి ఎం.రాం ప్రదీప్ తెలిపారు. ఇంగ్లీష్ నేర్చుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ బాషపై పట్టు సాధించాలని కోరారు. తిరువూరు మండలం చిట్టేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తాను రూపొందించిన క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తకాన్ని విద్యార్థులకు పరిచయం చేసి మాట్లాడారు. అనంతరం వాటిని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పి.వి.ఎన్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

నవధాన్యాల కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : వరి కోతల తర్వాత నవధాన్యాలు చల్లడం వల్ల భూమిలో జీవం ఉంటుందని మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ తెలిపారు. రెడ్డిగూడెం మండలం రంగాపురం రైతు సేవా కేంద్రం వద్ద నవధాన్యాల కిట్లను శుక్రవారం రైతులకు పంపిణీ చేశారు. నవధాన్యాల కిట్లను రైతులందరూ వినియోగించుకోవాలని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీమ్ లీడర్ మహేష్ రెడ్డి, మోడల్ మేకర్ రాణి మాట్లాడుతూ.. రైతుల కోసం నవధాన్యాల కిట్లు బయో రిసోర్స్ సెంటర్‌లో అందుబాటులో ఉంచామని, కావలసిన వారు సంప్రదించాలని కోరారు.

సివి రామన్, మేరీ క్యూరీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గౌరవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సివి రామన్, మేరీ క్యూరీ జయంతి వేడుకలను శుక్రవారం హెచ్‌ఎం గద్దె సూర్య కుమార్, సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సూర్యకుమార్ మాట్లాడుతూ.. సి.వి రామన్ పరిశోధనలు, రామన్ ఎఫెక్ట్, పరిశోధనా ఫలితాలను సమస్త మానవాళి వినియోగించుకుంటుందని తెలిపారు. సైన్సు ఉపాధ్యాయులు మహేశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మేరీ క్యూరీ కొనుగొనిన రేడియో యాక్టివిటీ మూలకం రేడియం కేన్సర్ నివారణలో ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారావు, శారద, శ్రావణి, వెన్నెల, రాజేష్, శంకర్, కవిత, పుష్ప, రజిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ (గ్రీవెన్స్ సెల్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కెడిసిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టేలా సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నితిన్, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మైలవరం : మైలవరం మండలంలోని చంద్రాల, గణపవరం విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని గణపవరం విద్యుత్ సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్ రామ్మోహన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. గణపవరం, చంద్రాల, కీర్తి రాయిని గూడెం, టీ గన్నవరం, వెదురు బీడం, కనిమేర్ల, పోరాట నగర్ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నెఫ్రాలజిస్టు సేవలు : కలెక్టర్



ప్రజాశక్తి - తిరువూరు : జిల్లాలోని ఎ.కొండూరు పరిసర ప్రాంతాల్లోని కిడ్నీ వ్యాధిగ్రస్తులను గుర్తించి మెరుగైన వైద్య సహాయం అందించాలనే లక్ష్యంతో నెఫ్రాలజిస్టు సేవలను విస్తృతం చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. చైతన్య నగర్, చీమలపాడు, మాన్‌సింగ్, రేపూడి, కంభంపాడు, లక్ష్మీపురం తదితర తండాలకు చెందిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి కిడ్నీ వ్యాధిగ్రస్తులను గుర్తించడంతోపాటు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు ఎ.కొండూరు ప్రాథమిక ఆర్యోగ కేంద్రంలో నెఫ్రాలజిస్టు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెఫ్రాలజిస్టు డాక్టర్ సరిత ఆధ్వర్యంలో వైద్య బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ.కొండూరు, రెడ్డిగూడెం, తిరువూరు మండలాల పరిధిలోని ప్రజలు కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. మద్యపానం, ధూమపానం, మత్తుపదార్థాల సేవించడం వంటి వారితో పాటు తరచూ కాళ్ళ వాపులు, కండరాల నొప్పులు, శరీరంలో నీరు చేరడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలతో బాధపడే వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రముఖ ప్రైవేట్ నెట్ వర్క్ ఆస్పత్రులకు చెందిన నెఫ్రాలజిస్టుల సహకారంతో వారానికి ఒక రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరీక్షలు నిర్వహించేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కిడ్నీ వ్యాధి లక్షణాలతో బాధపడే రోగులు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్యుల సూచనలను పాటించాలన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సాయంతోపాటు ఉచితంగా మందులు, పౌష్టి కాహారం అందజేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.



శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా జయప్రకాష్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి (పెద్ద శివాలయం) దేవస్థానం చైర్మన్‌గా అన్నపూర్ణ సేవా సమితి వ్యవస్థాపకులు మహంకాళి జయప్రకాష్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే కొత్తగా నియమితులైన పాలకమండలి సభ్యులు కూడా ప్రమాణం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని దేవస్థానం చైర్మన్, పాలకమండలి సభ్యులను అభినందించారు.



భువనేశ్వరి సేవలు స్ఫూర్తిదాయకం

టిడిపి మహిళా నేత మన్నే కళావతి

ప్రజాశక్తి- నందిగామ : సిఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి ప్రతిష్టాత్మక 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డును అందుకున్న సందర్భంగా విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం పాలకవర్గ సభ్యులు, టిడిపి మహిళా నేత మన్నే కళావతి, పేరకలపాడు సర్పంచ్ మన్నె సాత్విక, టిడిపి సీనియర్ నాయకులు శాఖమూరి సరోజిని హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో ప్రజాసేవ, సామాజిక, సాధికారత రంగాలలో చేసిన విశేష కృషిగానూ లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్లో ప్రతిష్టాత్మక 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 పురస్కారం అందుకోవడం అభినందనీయమన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం విశేష కషి చేస్తున్న భువనేశ్వరి సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి కి తెలుగు మహిళా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

దెబ్బతిన్న రహదారుల పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం పర్యటించారు. నందిగామ చందాపురం బైపాస్



అండర్‌పాస్ వద్ద ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ మాధవి సుకన్యను కలిసి వర్షాలకు దెబ్బతిన్న ప్రధాన రహదారులు, ఉప రహదారుల పరిస్థితి గురించి తెలుసుకున్నారు. రోడ్ల పరిస్థితిపై స్పష్టమైన నివేదిక ఆధారంగా వెంటనే మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు.

కెటిఆర్ మహిళా కళాశాలలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక కెటిఆర్ మహిళా కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. జాబ్‌మేళాలో వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. కెటిఆర్ కళాశాల చైర్మన్ పర్వతనేని నిర్మల, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సుష్మ, డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ నరేష్‌కుమార్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ విక్టర్‌బాబు, డిస్టిక్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలంలోని పెడసనగల్లు జిల్లా పరిషత్ హై స్కూల్, కూచిపూడి శ్రీ సిద్ధేంద్రజిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్‌లో పదవ తరగతి కేంద్రాలను ఉయ్యూరు డివిజన్ ఉపవిద్యాధి. కారిణి ఐ .పద్మారాణి శుక్రవారం పరిశీలించారు. వచ్చే సంవత్సరం మార్చినెలలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించే మొవ్వ మండలంలోని ఈ కేంద్రాల్లో గల అవసరమైన పలు వసతులను పూర్తిస్థాయిలో పరిశీలించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ విజయ కుమారి, మండల విద్యాధికారిణి- కే శ్రీలక్ష్మి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్రూట్ జ్యూస్ అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో అయ్యప్పమాల ధరించిన కుటుంబ సభ్యుల కావడి పూజ యాత్ర ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అవనిగడ్డ లోని పెద్దపీఠంగా పేరొందిన పుట్ట శ్రీను గురు స్వామి ఆధ్వర్యంలో మోపిదేవిలోఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి మాల ధరించిన అయ్యప్ప భక్తులు పాల కావిడి, పూల కావిడి, పసుపు కుంకుమ, చందనం పన్నీరు, పండ్లతో కూడిన కావిడలను పాదయాత్ర చేసుకుంటూ మోపిదేవి తీసుకెళ్లారు. మార్గమధ్యంలో పులిగడ్డ సాయిబాబా గుడి వద్ద మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆదేశాల మేరకు జిల్లా వైసీపీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జై గోపాల్, పులిగడ్డ గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, పార్టీ నేతలు ఇంకొల్లు శేషగిరిరావుపాటు పలువురు పుట్ట శ్రీను గురుస్వామిని సత్కరించి కావాడీలతో మాల ధరించి బయలుదేరిన 300 మంది భక్తులకు ఫ్రూట్ జ్యూస్ అందజేశారు.

కమ్యూనిటీ హాలు ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం మారేడు మాక గ్రామంలో సుమారు 20 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేసిన ఎస్సీ కమ్యూనిటీ హాలును పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సిలు దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రయాణీకులతో సేవాభావం కనబరచాలి

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : విధి నిర్వహణలో ప్రశాంతంగా సేవాభావంతో ప్రయాణికులతో మెలగాలని ఏపీఎస్ఆర్టీసీ, కృష్ణాజిల్లా ప్రజా రవాణా అధికారి కొడమంచిలి వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం మచిలీపట్నం ఆర్టీసీ సిబ్బందికి ఒక రోజు శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీకి ప్రయాణికులే మూలధారం కనుక వారిపట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. ఉయ్యూరు డిపో మేనేజర్ కె.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ సరైన వేగ నియంత్రణ, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. గుడివాడ డిపో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) కే. కేశవరావు సురక్షిత డ్రైవింగ్ శిక్షకులు అబ్దుల్ భారీ ఆర్. మార్కండేయులు సిబ్బందికి శిక్షణ ఇచ్చిన వారిలో ఉన్నారు.

గ్రీవెన్స్‌లో వినతుల స్వీకరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నియోజకవర్గంలోని ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటుగా, ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రధానంగా పెన్షన్లు, ఇళ్ల పట్టాల గురించిన గ్రీవెన్స్ వస్తున్నాయని, వాటన్నింటినీ పరిష్కరించి ప్రతి ఒక్కరికీ తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం వి.బాబా ప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లోగిశెట్టి వెంకటస్వామి,బచ్చుల అనిల్ కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన :** పెడన మండలం తోటమూల గ్రామంలో టిడిపి పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం నిర్వహించారు .పెడన నియోజకవర్గంలో నాలుగు మండలాలు మరియు టౌన్ నుండి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలు విన్నారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాదు పోరంకిలోని నియోజకవర్గ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల అర్జీలను ఆయనకు సమర్పించారు. సమస్యలను సంబంధిత అధికారులతో సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఘనంగా హాకీ శతాబ్ది వేడుకలు

ప్రజాశక్తి-గూడూరు : భారత హాకీ శతాబ్ది వేడుకలు గూడూరు మండలం లోని గూడూరు జెడ్పీ హైస్కూల్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హాకీ కృష్ణా అధ్యక్షుడు సన్నిధి నాగసాయి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్య, క్రీడా శాఖల అధికారులు పాల్గొన్నారు. వేడుకల ప్రారంభంలో విద్యార్థుల ర్యాలీ,విద్యార్థుల నత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బి.ఎస్.సి. శేఖర్ సింగ్ మాట్లాడుతూ గర్వంగా జరుపుకుంటున్న హాకీ శతాబ్ది వేడుకలు భారత క్రీడా చరిత్రలో సువర్ణ అధ్యాయానికి నాంది అని పేర్కొన్నారు. నాలుగు జట్లకు చెందిన 72 మంది బాలురు, బాలికలు పాల్గొనడం ఎంతో ప్రోత్సాహకరమన్నారు. అనంతరం ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్-2025 పోటీలు నిర్వహించారు. విజయం సాధించిన బాలికల జట్టు, బాలుర జట్టుకు మెడల్స్, సర్టిఫికేట్లు అందజేశారు. జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి ఝాన్సీ లక్ష్మి, ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎం.అరుణ, ఎంఈఓ సుబ్రహ్మణ్యం, పాఠశాల హెచ్.ఎం. జి. వెంకట విజయ కుమారి, సర్పంచ్ సులోచనారాణి పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష రేసులో 'అందే'

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ఈ నవంబర్ నెల ఆఖరిలోపు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు జరగనున్నాయి. మచిలీపట్నంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం కార్యకర్త నలుబోలు సామ్యూల్ తదితరులు భవన మరమ్మత్తు కార్యక్రమాలు చేపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు జెడి శీలం, కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగ నాయకులు సొంటి నాగరాజు తదితరులు అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తున్న అందే శ్రీరామమూర్తి పేరును సిఫార్సు చేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

వందేమాతరం గీతం 150వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వందేమాతరం జాతీయ గీతం స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా భారత దేశ ప్రగతికి, అభివద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ జాతీయ పతాకం ముంగిట జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్, సహాయ కలెక్టర్ పర్వీన్ జాహిద్ లతో కలిసి జాతీయ పతాకం చేతబూని వందేమాతరం గీతాలాపన చేశారు. డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, డిఎస్ఓ మోహన్ బాబు డి టి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** వెయ్యి పిరంగులకు మించిన భయాన్ని బ్రిటీష్ వారిలో వందేమాతరం నినాదం పుట్టించిందని పుట్టించిందని పలువరు వక్తలు కీర్తించారు. 150 సంవత్సరాల జాతీయ గీతం స్మారకోత్సవం పురస్కరించుకుని ఉయ్యూరు, మండల పరిధిగ్రామాల్లో శుక్రవారం గ్రామసచివాలయాలు, కూడళ్ళలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వందేమాతరం గీతం ఆలపించి వందేమాతర ఉద్యమం గురించి తెలియజేశారు. కడవకొల్లులో జరిగిన సమావేశంలో ఎంపీడీవో శేషగిరిరావు, సర్పంచ్ మంగినేని సుధారాణి, ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్ కు మార్, కుప్పాల అంజిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద వందేమాతరం స్మారకోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు,శానటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, నాగరాజు మురాల నరేష్ సచివాల సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** వందేమాతరం గేయంకు నూటఏభై ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఆ గేయాన్ని కృష్ణా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు సామూహికంగా ఆలపించారు. ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య కె రాంజీ పాల్గొని వందేమాతరం గేయ విశిష్టతను తెలియజేశారు. డా. ఎం బాబురెడ్డి, డా. ఎం శ్రావణి, డా. పద్మజ, డా. శేషారెడ్డి, దుర్గాప్రసాద్, పిడి పి గోపి, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెడన :** పెడనలోని తోటమూల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలం లోని ఎండిఒ కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ,ఎంపిడిఒ వీర్ల సీతారామరాజు,ఇఒపిఆర్డి నాయక్, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, ఏపీఎం లక్ష్మారెడ్డి, శ్రీరంగపురం గ్రామ కార్యదర్శి వల్లభనేని బాబు పాల్గొన్నారు **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఆచార్య ఎన్.జి.రంగా 125వ జయంతి, వందేమాతరం 150 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గాంధీ క్షేత్రం, గ్రామీణ యువజన వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వందేమాతరం గీత రచయిత బకించంద్ర చటర్జీ, ఎన్ జి రంగ చిత్రపటాలకు మండలి వెంకట్ రామ్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వ రరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** మండల పరిషత్ కార్యాలయం, ప్రతి గ్రామంలోని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల ఉద్యోగులు, డ్వాక్రా సంఘాల లీడర్లు, ఉపాధిహామీ మేట్‌లు, కూలీలతో కలిసి జాతీయ జెండాను ఏగురవేసినట్లు ఎంపిడివో బివై విష్ణుప్రసాద్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, వెలుగు, మండల సమైక్య అధ్యక్ష, కార్యదర్శిలు, గ్రూపు లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.



బందరు కలెక్టరేట్‌లో గీతం ఆలపిస్తున్న కలెక్టర్, అధికారులు

ఘనంగా నేషనల్ లీగల్ సర్వీసెస్ డే

ప్రజాశక్తి - గుడివాడ : నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా మండల న్యాయ సేవాధికారి కమిటి వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా కోర్టు కాంపౌండ్‌లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా 11 అదనపు జిల్లా న్యాయమూర్తి జి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉచిత సహాయం ఉండాలని కాన్సెప్ట్‌తో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే షెడ్యూల్ కులాలు షెడ్యూలు, తెగలు, భూకంప బాధితులు, ప్రకృతి వైపరీత్యాల వలన సంభవించిన ప్రమాదాల నుంచి ఎవరికైనా కేసులు ఉంటే వారికి ప్రతి ఒక్కరికి కూడా ఉచిత సహాయం అందజేయటమే ఈ లీగల్ సర్వీసెస్ అథారిటీ ధ్యేయమన్నారు. సేవ్ ది గాళ్ చైల్డ్ మీద అన్ని పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్ వాసుదేవ్, జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి, అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అరుంధతి, బార్ ప్రసిడెంట్ టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జడ్జి సుబ్రహ్మణ్యం

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న లక్ష్మీబాయి

ప్రజాశక్తిలి-మోపిదేవి : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని కేరళలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థాన ట్రస్టీ అశ్వతీ తిరునాళ్ గౌరీ లక్ష్మీబాయి దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన గౌరీ లక్ష్మీబాయికి దేవస్థాన కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ప్రముఖ నిర్మాత, సినీ నటులు కొల్లా అశోక్ కుమార్‌తో కలిసి గౌరీ లక్ష్మీబాయి ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందించారు. తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, ఆలయ సూపర్నెండెంట్ అచ్యుత మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ డిప్యూటీ ఎంపిడిఓగా త్రినాథ్

ప్రజాశక్తి- మొవ్వ : మొవ్వ మండల డిప్యూటీ ఎంపీడీవో (ఈఓపిఆర్‌డి)గా పి. త్రినాథ్ బాధ్యతలు చేపట్టారు. ఈయన కోనసీమ నుంచి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై డిప్యూటీ ఎంపీడీవో గా బదిలీపై విచ్చేసి ఇన్చార్జి ఈఓపిఆర్‌డి ఈడే వీర హనుమాన్ గౌడ్ నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కూచిపూడి గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి మర్యాద పూర్వకంగా కలుసుకొని పంచాయితీ సిబ్బంది, సచివాలయ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు.

రోడ్డుపై మురుగునీటితో ఇబ్బందులు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం శారదానగర్ ప్రధాన మార్గంలో కొజ్జాల్లి పేట కళ్యాణ మండపం దగ్గరలో మెయిన్ రోడ్డు పైకి మురుగునీరు చేరి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పక్కన ఉన్న డ్రైనేజీ పూర్తిగా పూడుకుపోయి రోడ్డు పల్లంగా ఉన్నచోట నీరు నిలిచి తీవ్ర అసౌకర్యంగా ఉన్నట్లు స్థానికులు వాపోతున్నారు. తుఫాను వెళ్ళిపోయి పది రోజులవుతున్నా మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంలో నగరపాలక సంస్థ అధికారులు విఫలమయ్యారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



మంచినీటి కాలుష్యాన్ని అరికట్టాలి

-సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : గొల్లపాలెం గట్టు మెయిన్ వాటర్ పైపులైను లీకేజీల మరమ్మత్తులు చేపట్టడం హర్షణీయమని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు పేర్కొన్నారు. ఈ విషయమై పలుమార్లు కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు



చేయడం జరిగిందని తెలిపారు. ఈ సోమవారం పిజిఆర్ఎస్‌లో కమిషనర్ ధ్యానచంద్‌కు వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. తమ ఫిర్యాదుకు స్పందనగా విఎం సి సిబ్బంది శుక్రవారం దెబ్బతిన్న మంచి నీటి పైప్ లైన్లకు మరమ్మతులు చేపట్టారన్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పనులను పరిశీలించినట్లు తెలిపారు. డ్రైనేజీ సైడు పైపు లీకేజీల వలన మెయిన్ వాటర్ పైప్ లైన్‌లోకి మురుగు నీళ్లు కలిసి ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్నారని, ఇటువంటి లీకేజీలను 24 గంటల్లో అరికట్టే విధంగా అధికారులు అదనపు సిబ్బందిని నియమించి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. మహంతిపురం, గొల్లపాలెం గట్టు ప్రాంతాల్లో పాత పైప్ లైన్‌లు తొలగించి కొత్త పైపులైన్లు ఏర్పాటుకు ఆమోదం పొందినా కార్పొరేషన్ నిధులు కొరత కారణంగా పనులు ప్రారంభం కాలేదన్నారు.అతిసార వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలలో భాగంగా దెబ్బతిన్న మంచినీటి పైపులైన్లుకు మరమ్మత్తులు చేపట్టి తాగునీటి కాలుష్యాన్ని నివారించాలని వియంసి కమిషనర్ కు విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలు

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్రస్థాయి పోటీలకు తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక య్యారు. ఈ నెల 6న గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సాఫ్ట్ బాల్ అండ్ బేస్ బాల్



జిల్లా స్థాయి సెలక్షన్స్ జరిగినట్లు ప్రధానో పాధ్యాయులు పి.ఎస్.ఎన్.రాజు తెలిపారు. అండర్ 14, అండర్ 17 విభాగాలలో ఎం.చరిష్మా , జి.గీతా భవిష్య, ఎం.మయూరి, అండర్ 17 విభాగంలోనూ కె.లాస్య, కె.నాగలక్ష్మి, జె.గౌతమిలే కాకుండా అండర్ 14 విభాగాల్లోనూ అత్యంత ప్రతిభ కనపరిచిన విద్యార్థినులు కూడా రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులతో పాటు రాజు పిడి లు లు జి. సుకన్య, బి. జయలక్ష్మి, పాఠశాల సిబ్బంది అభినందించారు.

సరస్వతీ దేవి కళా వేదిక ప్రారంభం

విజయవాడ రూరల్: విజయవాడ రూరల్ మండలం నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో నిర్మించిన శ్రీ సరస్వతీ దేవి కళా వేదికను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థుల సమక్షంలో 1977-78 టెన్త్ బ్యాచ్ విద్యార్థి యోగాచార్య



గుంటక, విజయ భాస్కర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. పాఠశాలలో కళావేదిక లేకపోవడంతో గుంటక విజయ భాస్కర్‌రెడ్డి ముందుకొచ్చి పెద్ద మొత్తంలో విరాళాన్ని ప్రకటించడంతో 1978-79 టెన్త్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థి, పాఠశాల అభివృద్ధి ప్రధాత నరెడ్ల సత్యనారాయణరెడ్డి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. స్థానికంగానూ, ఇతర ప్రాంతాలలో ఉన్న పూర్వ విద్యార్థులు, దాతల నుంచి విరాళాలను సమీకరించి పాఠశాల ఆవరణలో నూతన భవనం ఎదుట సరస్వతీ దేవి కళావేదిను నిర్మించారు. రాజస్థాన్‌లోని జైపూర్ నుంచి సరస్వతీ దేవి పాలరాతి విగ్రహాన్ని తెప్పించి కళావేదిక పక్కనే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరపనేని రవి ప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ పట్నాల నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు గోపీనాథ్, త్రిపుర సుందరి దేవి, అన్నపూర్ణ, జయలక్ష్మి, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు నరెడ్ల సత్యనారాయణరెడ్డి, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.లత

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

- **మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు**



ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వం వెంటనే నూతన పిఆర్సి కమిటీని నియ మించి ఐఆర్ ప్రకటించా లని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ తిరువూరు మండల మహాసభ స్థానిక సత్య బిఈడి కళాశాలలో గురువారం రాత్రి బి.ప్రమీల అధ్యక్షతన జరిగింది. ఈ సభలో లక్ష్మణరావు మట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. పోరాటాలతోనే సమస్యలను పరిష్కరించుకోవాలని, అటువంటి పోరాటాలకు కార్యాచరణ రూపొందించుకోవాలని లక్ష్మణరావు యుటిఎఫ్ నేతలకు విజ్ఞప్తి చేశారు సూచించారు. ఈ మహాసభలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రచురణాల కమిటీ సభ్యులు ఎన్.ముత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డి.అపర్ణ, జిల్లా గౌరవ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్, జనవి జ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగా ధర్, ఆలిండియా లాయర్స్ యూనియన్ ఎం.నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం యుటిఎఫ్ తిరువూరు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి.వెంకటస్వామి, పి.నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులు ఎస్.కె.బాజీ, సహాధ్యక్షులుగా ఎం రవీంద్ర, బి ప్రమీల, కోశాధికారి ఎం.యేసు పాదం, కార్యదర్శులుగా సిహెచ్. ఏడుకొండలు, ఎం.ఇమ్మానియేల్, కె.రజిని, జి.రాంబాబు, కె. మోహన్ రావు, డీ.జయలక్ష్మి, కె. కష్ణారావు, ఎం రాము, జిల్లా కౌన్సిలర్లు గా ఈవి భరత కుమారి, మీనుగు రాంబాబు ఎస్. ఉషారాణి, ఆర్. వినయ్ కుమార్, కె.లావణ్య, టివి.రమేష్ ఎన్నికయ్యారు.

వీనుల విందుగా వీణా కచేరి

విజయవాడ : నిరంతరం రణగొణ ధ్వనులతో విసిగిపోతున్న జనం- శుక్రవారం రాత్రి గాంధీనగర్ వి.హెచ్. గ్రంథాలయంలో జరిగిన 'వీణ కచేరీ'తో ఉల్లాసంగా సేదదీరారు. నాలుగు దశాబ్దాలుగా దేశ, విదేశాల్లో



లెక్కకు మించి సంగీత ప్రదర్శనలు ఇచ్చి.. ఎన్నెన్నో అవార్డులు రివార్డులు అందుకున్న వీణా విద్వాంసురాలు యోగవందన- వలజి వర్ణం (ఆదితాళం), శ్రీ మహాగణపతిం (నాటరాగం), శంభో మహాదేవ (పంతువరాళి రాగం, రూపక తాళం), బాలగోపాల (భైరవిరాగం, ఆదితాళం) తదితర అంశాలకు సద్గురు చరణ్ (మదంగం), ఎస్.హనుమంతరావు (ఘటం) అందించిన సహకారం అద్భుతం. స్థానిక ప్రముఖ సంగీత సంస్థ "స్వరజరి" ఆధ్వర్యంలో జరిగిన వీణావాదన కార్యక్రమాన్ని సంగీత పిపాసి, పోషకురాలు ప్రతాపగిరి దుర్గాదేవి సంస్మరణార్థం ఆమె కుమార్తె "వీణ విదుషి" అచల శంకరనాథ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. సంస్థ అధ్యక్షుడు మోదుమూడి సుధాకర్ పర్యవేక్షణలో ఆద్యంతం అద్భుతంగా సాగిన కచేరీలో ప్రతిసారీ సుదీర్ఘ కరతాళ ధ్వనులతో హాలు మారుమోగింది.

వీల్ చైర్ వితరణ

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో అధికారు లకు తమ సమస్యలను ఫిర్యాదుల రూపంలో చెప్పుకొవడానికి వచ్చే భాధితుల్లోని వృద్ధు లు, వికలాంగుల సౌకర్యార్థం రెడ్ క్రాస్ సొసైటీ



వారు వీల్ చైర్‌ను పోలీస్ కమిషనరేట్‌కు వితరణ చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ సమరం, వైస్ చైర్మన్ వెలగ జోషి, కార్యదర్శి చిట్టిబాబు శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని ఫిర్యాదుల స్వీకరణ కేంద్రం వద్ద పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖరబాబుకు వీల్ చైర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి కే.జి.వి సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వందేమాతరం గీతాలాపన

విజయవాడ : స్వాతంత్ర్య ఉద్యమంలో 'వందేమాతరం' గేయానిది గొప్ప పాత్రని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. జాతీయ గేయం 'వందేమాతరం'కు 150 సంవత్సరాలు పూర్తయ్యాయిన సందర్భంగా విఎంసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం 'వందేమాతరం' గీతాన్ని సమూహంగా ఆలపించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజీరావు, మరుపిళ్ళ రాజేష్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి వెంకటనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, పాల్గొన్నారు. **గంపలగూడెం:** గంపలగూడెంలోని గీతాంజలి స్కూల్లో సామూహిక వందేమాతర గీతాలాపన శుక్రవారం జరిగింది. వందేమాతర గీతం రచించబడి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో 800 మంది విద్యార్థులు 150 మీటర్ల త్రివర్ణ పతాకంతో స్కూలు నుండి గంపలగూడెం గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వై వెంకట రెడ్డి, ఐఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ పోతూరి సురేష్ మాట్లాడుతూ వందేమాతరం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. **వత్సవాయి :** పెనుగంచిప్రోలులో స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికోన్నత పాఠశాలలో వందేమాతరం గేయం ఉత్సవాలు వ్యాయామ ఉపాధ్యాయులు వేగినేటి వెంకటరమణ నిర్వహణలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అజాద్, ఇన్‌ఛార్జ్ హెచ్ఎం ముక్కా సత్యనారాయణ, ఉపాధ్యాయులు రాఘవరావు, గంటా వెంకటేశ్వరరావు, నల్లూరి పద్మ, పాకలపాటి ఉష, వాణి, ప్రమీల, స్వాతి శిల్ప, భారతి, పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది శుక్రవారం వందేమాతరం జాతీయ గీతాలాపన చేశారు. గీత రచయిత బకించంద్ర చటర్జీని స్మరిస్తూ, జాతీయ జెండాను చేతబూని ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రేష్మా బేగం, ఆరోగ్య పర్యవేక్షకులు కె.రవి, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట పట్టణంలోని విజ్ఞాన్ స్కూల్ ఆవరణలో వందేమాతరం గీతాలాపన వేడుకలు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తన్నీరు సుధారాణి విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని సమూహంగా ఆలపించారు. **విజయవాడ సిటీ :** విజయవాడ వన్‌టౌన్ శివాలయం వీధిలో మాజీ కార్పొరేటర్ ఉత్తమ్ చంద్ బండారి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద వందేమాతర గీతాలాపన చేసి, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీయూష్ దేశాయ్, పొట్టి శ్రీహరి, కిలారి శ్రీనివాస్, పాల్గొన్నారు. **విజయవాడ :** విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో వందేమాతరం ఆలాపన కార్యక్రమం శుక్రవారం జరిగింది. గ్రంథాలయ అధికారిని కే రమాదేవి ముందుగా వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర చటర్జీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించేను. అనంతరం విద్యార్థులందరూ కలిసి సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. **విజయవాడ :** హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ, సత్యనారాయణపురంలోని ఏకేటిపి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వందేమాతరం గేయం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిబి సెక్రెటరీ షేక్.ఉమర్ అలీ, హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు, ఎన్టీఆర్ జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ సమన్వయకర్త డాక్టర్ మామిడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నరసింహరావు, హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ అధ్యక్షులు, సహధక్షులు గిరిబాబు, సురేష్ పాల్గొన్నారు.



అలరించిన చతుర్భాషా సినీ సంగీత విభావరి

విజయవాడ : అమృత రాగసుధ ఈవెంట్స్ (సీజన్ - 1) ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గాంధీనగర్ ఆశిష్ స్టూడియోలో తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషల సినిమా పాటల కచేరి విజయవంతంగా జరిగింది. ప్రముఖ గాయకుడు (సంస్థ అధ్యక్షుడు) మేకల అమత సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కచేరీలో ఔత్సాహిక గాయనీ గాయకులు సుహాసిని, సుమలత, మధుమోహన్, శ్యాంసుందర్ తదితరులు జనరంజకంగా గానం చేశారు. సూర్య ట్రాక్స్ పై సహకరించారు. బడుగు బలహీన వర్గాలకు తరచూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బి. సరోజినీ దేవికి ఈ సందర్భంగా సుధాకర్ తదితరులు సత్కారం చేశారు.



ఘంటసాల బయో పిక్ మేకర్స్‌కు సన్మానం

విజయవాడ : ప్రముఖ సినీ సంగీత విద్వాంసుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవితంపై పూర్తి నిడివి చిత్రాన్ని నిర్మించిన సీహెచ్ రామారావు (దర్శకుడు), ఫణి (నిర్మాత) దంపతులను శుక్రవారం సాయంత్రం గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి సీహెచ్ చిట్టిబాబు, డా. పరుచూరు విజయలక్ష్మి, బి.వి. వీరభద్రరావు, కె. డేవిడ్ రాజు, ప్రసూనారామన్, కొప్పరపు బలరాం తదితరులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమంలో లయన్ కొండేటి శ్రీదుర్గా నాగమణి, ఏ జయప్రభు, ఆర్.మధుసూదన రావు, మహేశ్వరి, మౌనిక తదితరులు వివిధ చిత్రాల్లోని పాటలు పాడి అలరించారు.



జిఆర్‌టి హోటల్లో కేక్ మిక్సింగ్ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని జిఆర్‌టి హోటల్లో క్రిస్మస్, నూతన సమత్సరం సందర్భంగా సాంప్రదాయ కేక్ మిక్సింగ్ వేడుకలు శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్‌తో పండుగను ప్రతి ఒక్కరూ జరుపుకుంటారని, తమ హోటల్ నందు ప్రతి సమత్సరం కేక్ మిక్సింగ్ వేడుకలు నిర్వహిస్తున్నామని హెూటల్ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్ తెలిపారు. కాక్ మిక్సింగ్‌లో డ్రై ఫ్రూట్, నట్స్ అన్ని కలిపి తయారు చేస్తారని అన్నారు. ఈ విధంగా తయారు చేసిన కేక్‌ను పండుగ రోజు అందచేస్తామని తెలిపారు. పండుగల సందర్భంగా అన్ని రకాల కేక్‌లపై ప్రత్యేక రాయితీ అందిస్తున్నామని అన్నారు.